# ఎగరాల్సిన సమయం

poetry



బాలసుధాకర్ మౌళి



బాలసుధాకర్ మౌళి

# ఎగరాల్సిన సమయం

చంపావతి ప్రచురణలు

**EGARAALSINA SAMAYAM**
Poetry
by Balasudhakar Mouli


First Edition : 21st September 2014



© : Poet



S. Balasudhakar Mouli
Near SBI, Boya Street
Nellimarla (S.O)
Vizianagaram (Dist.) - 535 217
Cell : 9676493680
e-mail : champaavathi@gmail.com



Cover Design : Akbar

Price : 80/-

DTP : A. Sankar

Printed at : PrintEx, Vizag
Ph : 2740795

For Copies : Prajashakti Book Stores
Vishalandhra Book Stores

e-book : www.kinige.com

# కవితా ఝరి


| | | |
|---|---|---|
| 1. | వో పసిపిల్లా.. వో పద్యం... | 1 |
| 2. | పిల్లలూ.. కవులూ... | 3 |
| 3. | తరగతి గదిలో.. | 4 |
| 4. | పరీక్ష గదిలో.. | 7 |
| 5. | క్యూబా | 9 |
| 6. | సంస్కృతి చెక్కకాళ్లపై నడుస్తూ... | 12 |
| 7. | నదిపాట | 14 |
| 8. | అలల చేతివేళ్లతో.. | 17 |
| 9. | మాట | 19 |
| 10. | మాష్టారూ.. జవాబు చెప్పరూ...! | 21 |
| 11. | లంబాడీ దు:ఖం | 23 |
| 12. | అతను | 25 |
| 13. | కాసింత ఎర్రదనాన్ని వొదిలేసి.. | 27 |
| 14. | నగ్నపాదాల కన్నీళ్లదే రంగు ? | 29 |
| 15. | నిషిద్ధాలను ఛేదించినట్టు | 31 |
| 16. | Dictator | 33 |
| 17. | ఎర్రరెక్కల పావురాలు | 35 |
| 18. | రైల్లో - 1 | 37 |
| 19. | రైల్లో - 2 | 39 |
| 20. | రైల్లో - 3 | 40 |
| 21. | రైలు దేశం | 42 |
| 22. | కల్లోల కడలి కన్నబిడ్డ ! | 46 |
| 23. | ఏమీ పురోగతిలేని.. | 48 |
| 24. | నిరసనకారుడు | 50 |
| 25. | గాయపడ్డ ప్రాంతంమీద.. | 52 |
| 26. | పగిలిన నెత్తుటి కడవ | 57 |
| 27. | మనిషి అరణ్యం | 55 |
| 28. | నా దేశంలో ఉదయం | 58 |
| 29. | కర్ఫ్యూ రాత్రిలో.. | 60 |
| 30. | తీహార్ 'మరకలు' | 62 |
| 31. | 'గాజా'కు నా రక్తలేఖ.. | 64 |
| 32. | అంతా తెలిసి కూడా.. | 66 |
| 33. | పక్షులన్నీ గుమికూడి | 69 |
| 34. | చీకటి సూరీడు | 71 |
| 35. | చీకటి కుక్కను తన్ని.. | 73 |
| 36. | వజ్రాయుధధారి | 75 |

| | | |
|---|---|---|
| 37. | శిల్పి | 77 |
| 38. | సోంపేటవాళ్లు | 79 |
| 39. | కోటిపాం.. నా కోటిపాం... | 81 |
| 40. | పరవాడై ఉదయిస్తూ.. | 83 |
| 41. | దేహసముద్రాలపై | 86 |
| 42. | స్తబ్దత | 88 |
| 43. | ప్రకటన పాము | 90 |
| 44. | అవాంఛిత అవయవం | 92 |
| 45. | అమ్మ మాట్లాడింది | 94 |
| 46. | Retrogression ? | 96 |
| 47. | అజేయులు | 98 |
| 48. | ఎగరాల్సిన సమయం | 99 |
| 49. | మట్టి విల్లవుతుంది | 101 |
| 50. | నదుల్లా.. జలపాతాల్లా... | 103 |
| 51. | నిర్బంధం నుంచి.. ఆ కళ్లు | 105 |
| 52. | అతను ఈ దేశానికి.. | 107 |
| 53. | కొడవలి చెయ్యి | 109 |
| 54. | నీడల ఉయ్యాల జాతర కోసం.. | 111 |
| 55. | ప్రవల్లిక గీసిన చిత్రాలు | 113 |
| 56. | చీకటి రంగు ? | 115 |
| 57. | అరణ్య స్వప్నం | 118 |
| 58. | తెగిన గీతమొకటి | 122 |
| 59. | ఏడు తరాలు | 124 |
| 60. | ఛావెజ్ కవితలు రెండు | 126 |
| 61. | పడమటి ఆకాశంపై తూర్పు గీతం | 128 |
| 62. | After giving birth | 130 |
| 63. | నాయనలో సగం | 132 |
| 64. | రేపటిలోకి.. | 134 |
| 65. | విగ్రహంగా మార్చొద్దు ! | 138 |
| 66. | ఒక మొలక | 140 |
| 67. | ఆ మునివేళ్లు.. కుక్కపిల్ల ! | 142 |
| 68. | మన్సూర్.. మన్సూర్... | 144 |
| 69. | కాళ్లు – నదులయినప్పుడు | 146 |
| 70. | కలల వంతెన నేస్తూ.. | 148 |
| 71. | గూడు | 150 |
| 72. | దొప్ప | 152 |
| 73. | యిప్పటికీ | 154 |
| 73. | నువ్వింకా అక్కడే – | 157 |

ఉపాధ్యాయుడు స్వాప్నికుడు
విద్యార్థులు స్వప్నసాధకులు

# వో పసిపిల్లా.. వో పద్యం...

అంత నిర్మలంగా నిర్భయంగా నిద్రించటం ఎవరికి సాధ్యం?
– ఆ పసిపిల్లకే సాధ్యం

అంతవరకూ
చేత్తో ఆ తల్లి చీర అంచుని
పట్టుకొని
చిరుపిడికిళ్లను బిగించి
        లాగి లాగి
కిలకిలా నవ్వుతూ
కళ్లు మూతలు పడుతుంటే
      నెమ్మదిగా నిద్రమత్తులోకి..

బహుశా
పసిపిల్లలు నిద్రించేటప్పుడు
తుమ్మెదలూ
సీతాకోకచిలుకలూ
      అదృశ్యంగా
వాళ్ల తలల చుట్టూ తిరుగుతుంటాయనుకుంటా –
రహస్యంగా వొక అల్లికలాంటిదేదో
      నిర్మాణమవుతుందనుకుంటా –

వొక అల నెమ్మదిగా రాళ్ల మీద నుంచి
      కిందకు జారుతున్నట్టు

ఎక్కడ నుంచో వో పిచ్చుక
గడ్డిపుల్లలను ఏరుకొచ్చి
అత్యంత నిమగ్నతతో
పెడకన
గూడు అల్లుతున్నట్టు
నిద్రలోకి
ధ్యానంలాంటి నిద్రలోకి...

●

రాత్రంతా మెలకువగానే వుంటా
ఏ తెల్లారు జామునో
రాస్తున్న కవిత్వాన్ని పక్కన పెట్టి
నిద్రకు ఉపక్రమిస్తాను
నిద్రలో పసిపిల్ల ముఖమే
నా కళ్లముందు
తేలియాడుతూ –

కల్లోల దేశాన్ని
కవిత్వం చేస్తున్నప్పుడు
కవిత్వం
పసిపిల్లలా వుండాలనుకోవడంలో
తప్పేముంది?
పసిపిల్లలాంటి నిర్మలమైన, నిర్భయమైన
పద్యాన్ని సృజించేవరకూ
రాత్రుళ్లు యిలానే –

*రచనా కాలం : 07-10-2013*

# పిల్లలూ.. కవులూ...

కనిపించని పూలగుత్తులతో పిల్లలు ఎదురుచూస్తుంటారు
అభిమానం కొంత
ఆరాధన కొంత
కళ్ల నిండుగా పరిమళిస్తుంటుంది

కవుల ఆలోచనలచేతుల్లోనూ
కనిపించని శ్రమసౌందర్యపు పూలుంటాయి
కరచాలనం చేసినా
కౌగిలించుకున్నా
కళ్ల ఆర్ద్రమేఘాల బిందువులు
దేహం నుంచి దేహంలోకి ప్రవహిస్తాయి

కవులూ
పిల్లలూ
ఏ దేశానికైనా ప్రాణవీచికలు !

*రచనా కాలం : 04-04-2014*

# తరగతి గదిలో..

పాఠం చెప్పడమంటే -
యుద్ధాన్ని నిర్వహించడం
నేను నాతో
నేను నా పిల్లలతో
తరగతి గది - నాకు యుద్ధభూమి
ధర్మయుద్ధం తెలిసినవాడే
గురితో పాఠం చెప్పగలడని
                నా నమ్మకం

పాఠం చెప్పడమంటే
        నాలుగు పేజీల ఊకను యాంత్రికంగా
                చల్లడం కాదు
        నాలుగు కన్నీటి బిందువుల ఆర్తనను కళ్ల ముందు
                నిలపడం
        నేలరాలిన నెత్తుటి పుష్పాల చైతన్యదీప్తిని
                రక్తంలోకి ప్రవహింపజేయడం

పాఠం చెబుతున్నప్పుడు
నా తరగతి గది పిల్లల్లో
భావోద్వేగాల తళుకుల సరస్సులను చూస్తాను
పాఠం చెబుతూ చెబుతూ
ఒక్కసారి ఆగి
ఊపిరి వొదిలి

దరహాసం చేసినప్పుడు
వాళ్ల కళ్ల నిండా సకల నదులూ నెమళ్లగుంపులా
కదలాడ్డం చూస్తాను

తరగతి గదిలోనే
నేను అసలైన కళాకారుణ్ణవుతాను
గొప్ప ఊహాశీలినవుతాను
విప్లవ విధేయునిగా ప్రకటించబడతాను
తరగతి గదిలో నేను
నేను నా తల్లినే అవుతాను

తరగతి గది
రక్తం చిందే వెయ్యి కన్నుల నేల
చెమట చమురుతో
శ్రమదీపాల కాంక్షలు వెలిగే
మడి
తల్లీతండ్రి వుండి లేకుండా పోయిన
అనాథ భూమి
దూరంగా ఎక్కడో వున్న ఇంటినొదిలి
హాస్టల్లో చదువుకుంటున్న
పిల్లాడి కలల సౌధం

తరగతి గది –
పదిహేనేళ్ల అమ్మాయి భవిష్యత్ ఆలోచనల
జీవిత చిత్రపటం
ఆకలితో నకనకలాడుతున్న
నా దేశం అశాంతి ముఖం

పాఠం చెప్పాలి –
పాఠం చెప్పడమంటే
యుద్ధ కౌశలతను నేర్పడమే

నిజంగా నువ్వు పాఠం చెప్పాలంటే
విశ్వ ఆవిర్భావ ప్రేలుడు నీలో సంభవించాలి
నీ నుంచి
ఓ సరికొత్త ఆలోచన మొక్క
చీల్చుకురావాలి
విశాల గగనం వైపు అది శాఖోపశాఖలుగా
విస్తరించాలి

పాఠం చెప్పాలి
పాఠం చెప్పాలంటే - నువ్వే తరగతి గదివి కావాలి

ఈ భూమ్మీద అత్యంత ఫలవర్ధకమైన నేలేదంటే
తరగతి గదే -
తరగతి గదే !

*రచనా కాలం : 17-07-2014*

# పరీక్ష గదిలో..

అమాయకులు పిల్లలు –
ఎవరో
దుకాణదారుడు
అమ్మడానికి సిద్ధంగా వుంచిన
వస్తువుల్లా
అలా క్రమ పద్ధతిలో –
తాళ్లతో బిగించి కట్టేసినట్టు
ఏమాత్రం కదలకుండా –
తలలు కిందకు వొంచుకుని
పరీక్ష పేపర్ నక్కముఖంలో
కళ్లను పాతి –

పరీక్ష నిశ్శబ్దంగా జరుగుతుంటుంది
గంట గంట
మోగుతుంటుంది
పరీక్ష పేపర్
పిల్లల మెదళ్లను ప్రశ్నలకోరలతో
నమలడం మొదలుపెడుతుంది

నాలుగు గోడల గదిని తలదన్నే గది
పరీక్ష పేపర్
పరీక్ష పేపర్ల గదుల్లో
పిల్లలు ఇరుక్కుపోతూ ఇరుక్కుపోతూ
వొట్టి జవాబుగానే కుదించుకుపోతూ –

అలా తూనీగలా ఎగిరి
విస్తారంగా పరచుకున్న సమాధానాల పొలాల మీదుగా
పయనించాల్సిన
　　　　ఆ కాసింత సమయం
ఒత్తిడి బెత్తం దరువులకే బలౌతూ -

చివరి గంట మోగుతుంది
పరీక్ష అయిపోతుంది

ఎప్పటికీ జవాబు తెలీకుండా పోతున్న వొకేవొక్క ప్రశ్న -
　　　　'పరీక్ష గది' అంటే ఏమిటి ?
- ఇంకా ఖాళీగా మిగిలిపోతూనే వుంది !

*రచనా కాలం : 05-08-2014*

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Egaralsina+Samayam](http://kinige.com/book/Egaralsina+Samayam)**

* * *